# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు





సంపుటి : 01 | సంచిక : 255 | వరంగల్ | గురువారం, 09 జులై 2026 | పేజీలు : 02

## ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి : కలెక్టర్



**జనగామ, పాలకుర్తి వాణి:** గ్రామ పంచాయతీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గ్రామ పంచాయతీ-సమగ్ర అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుని చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు మంజూరైన నిధులతో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో డీఆర్డీఓ భాస్కర్, డీపీఓ వెంకట్ రెడ్డి, ఈజీఎస్ పీడీ సూరి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.






## పేదల గుండెల్లో చిరస్థాయిగా ఉండే నేత డాక్టర్. వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి

### ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పేద బడుగు నిరుపేద ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నిలిచాడని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొని వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలదండ వేసి ఘన నివాళులు అర్పించారు. మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన మహానేతగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు నేటికీ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలిచి సేవ చేయాలనే ఆయన ఆశయాలను ప్రతి ప్రజాప్రతినిధి ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మంజుల, వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోగు శ్రీనివాస్, చెన్నూరు సర్పంచ్ కారు పోతుల శ్రీనివాస్ గౌడ్, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ చిలువేరి కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పెనుగొండ రమేష్, ఆకుల నాగరాజు, గాదపాక భాస్కర్, కిషన్ నాయక్, ఎంబిబిడి అబ్బాస్ అలీ, నీరటి చంద్రయ్య, మార శ్రీనివాస్, మాచర్ల పుల్లయ్య, ఆదినారాయణ, పాలెపు సత్తయ్య, వర్రె వెంకన్న, పన్నీర్ వెంకన్న, ఎం.డి. యాకూబ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# ఘనంగా ఎమ్మెల్యే కడియం జన్మదిన వేడుకలు

**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు శ్రీ కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హాజరై ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి కేక్ కట్ చేశారు. నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘన స్వాగతం పలికారు.అనంతరం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ ఇటీవల రైతు భరోసా నిధులు విడుదల చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి , వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాలాభిషేకం నిర్వహించారు.

### శ్రీహరికి జన్మదిన శుభాకాంక్షలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదినం సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ కాంగ్రెస్ నాయకులు,డాక్టర్ మేడారపు సుధాకర్, డాక్టర్ తాళ్లపెల్లి నరేష్ గౌడ్, మహ్మద్ పాషా, డాక్టర్ మిడతపెల్లి రాంబాబు, కార్తీక్ శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి : యశస్విని రెడ్డి

**పాలకుర్తి వాణి, రాయపర్తి :** మహిళలు ఆర్థికంగా బలోపేతం చెందటానికి ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి మహిళా సంక్షేమ కోసం కృషి చేస్తున్నారని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. కాట్రపల్లిలో మహిళల కోసం రూ.10 లక్షలతో సమైక్య భవనం - నిర్మాణ పనులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శ్రీకారం.మహిళల అభివృద్ధి, స్వయం సహాయక సంఘాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలో నూతన మహిళా సమైక్య భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ మహిళలకు శాశ్వత సమావేశ వేదిక కల్పించాలనే ఉద్దేశంతో రూ.10 లక్షల వ్యయంతో మహిళా సమైక్య



భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ భవనం ద్వారా స్వయం సహాయక సంఘాల సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు, శిక్షణా శిబిరాలు, వివిధ సంక్షేమ కార్యక్రమాలు ఒకే వేదికపై నిర్వహించే అవకాశం కలుగుతుందన్నారు.మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం ద్వారానే కుటుంబాలు, గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్న ఎమ్మెల్యే, మహిళల సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళలకు అవసరమైన మౌలిక వసతులు, స్వయం ఉపాధి అవకాశాలు, సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.ఈ కార్యక్రమంలో బ్లాక్, మరియు మండల అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, ఈదులకంటి రవీందర్ రెడ్డి, AMC వైస్ చైర్మన్ సిరికొండ కృష్ణ రెడ్డి, బిల్లా సుధీర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సురేందర్ రావు, సమ్మాయ నాయక్, స్థానిక సర్పంచ్ మరియు వివిధ గ్రామ సర్పంచులు, పార్టీ అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### మహిళా సమైక్య భవనానికి శంకుస్థాపన

**పాలకుర్తి వాణి, రాయపర్తి :** రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో మహిళల సాధికారతకు మరో ముందడుగుగా నూతన మహిళా సమైక్య భవన నిర్మాణ పనులకు పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి శంకుస్థాపన చేశారు.మహిళల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలకు ఉపయోగపడే విధంగా రూ.10 లక్షల వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా గ్రామంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కొండూరు గ్రామానికి చెందిన మాజీ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరాగాని రాజు తండ్రి అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మరియు



మండల అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, ఈదులకంటి రవీందర్ రెడ్డి, AMC వైస్ చైర్మన్ సిరికొండ కృష్ణ రెడ్డి, సీనియర్ నాయకులు రాం రెడ్డి, బిల్లా సుధీర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ రాయరపు యకన్న, వివిధ గ్రామ సర్పంచులు, పార్టీ అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన వారు ఓటర్ నమోదు చేసుకోవాలి

పాలకుర్తి వాణి, పాలకుర్తి : అరులైన వారు ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని వార్డు సభ్యులు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, కమ్మగాని సుధాకర్ గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షుడు పబ్బ సంతోష్ కుమార్ కోరారు.భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న SIR (Special Intensive Revision) కార్యక్రమంలో భాగంగా పాలకుర్తి పట్టణంలోని సంధ్యాకిరణం ఏరియాలో గల 54, 55 పోలింగ్ బూత్‌లకు సంబంధించిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ కొనసాగుతోంది. ఈ సందర్భంగా సంబంధిత BLOతో కలిసి వారు అర్హులైన ఓటర్లకు అవసరమైన దరఖాస్తు ఫారాలు నింపడంలో సహాయం అందిస్తూ, ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఓటరు జాబితాలో కొత్తగా పేరు నమోదు చేసుకోవాలనుకునే వారు, వివరాల్లో మార్పులు లేదా సవరణలు చేయించుకోవాల్సిన వారు, చిరునామా మార్పు, పేరు తొలగింపు వంటి అవసరాలు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం



చేసుకోవాలని కోరారు. అవసరమైన పత్రాలతో వస్తే ఫారాలు నింపడంలో పూర్తి సహకారం అందించబడుతుందని తెలిపారు. 54, 55 పోలింగ్ బూత్‌లకు చెందిన ఓటర్లు ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని వినియోగించుకొని తమ దరఖాస్తులను సకాలంలో పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, ప్రతి అర్హ పౌరుడు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ సోమేశ్వర్, కమ్మగాని నాగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన హనుమండ్ల తిరుపతిరెడ్డి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో జరిగిన నారా బోయిన యాకన్న -శ్రావణి వివాహ మహోత్సవానికి తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు హనుమండ్ల నరేందర్ రెడ్డి , కోడూరు మురళీధర్ రెడ్డి , మాజీ ఎంపిటిసి బొమ్మగాని భాస్కర్, పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కామారపు సునీల్, పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరి భార్గవ్, తొర్రూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్, గూడూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లొంక ఐలయ్య, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు చిక్కుడు రాములు, పట్టూరి శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు ఉప సర్పంచ్ కళ్యాణ్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## పరామర్శ



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మోకు దెబ్బ రాష్ట్ర కోఆర్డినేటర్, నాయకులు మొగులూరి యాకయ్య తండ్రి మొగులూరి వీర సోములు ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందారు. ప్రస్తుతం స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న వీర సోములు ని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట హనుమాండ్ల నరేందర్ రెడ్డి , మాజీ ఎంపిటిసి బొమ్మగాని భాస్కర్, పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కామారపు సునీల్, పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భైరి భార్గవ్, తొర్రూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341